సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com


బుధవారం 3 డిసెంబర్ 2025
పేజీలు 8








ఎకానమి ★ REASONING ★ జాగ్రఫీ




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



## పోటీపరీక్షల ప్రత్యేకం

# మృగరాజులా మారండి..!



**అడవికి అధిపతి సింహం. ఇలా అడవికి అధిపతి సింహం అని కథలు చెప్పగా మనం విన్నాం. మరి సింహాన్ని అడవికి అధిపతి చేసిందెవరు? మీరా!? నేనా? లేదా అడవిలో ఉన్న జంతుజాలం అంతా కలసి సింహాన్ని రారాజుగా ఎన్నుకున్నాయా? లేదే! మరి అడవికి అధిపతి సింహం ఎలా అయింది? ఎలా అయిందంటే దాని ఏటిట్యూడ్ దానిని అడవికి అధిపతిని చేసింది. దాని సహజలక్షణాలు దానిని అడవికి కింగ్‌ని చేసాయి. అదే జూలు విదిలించి, గర్జించి, తన రాజసంతో అధిపతి అయింది. తానే అలా క్రియేట్ చేసుకుంది. అందుకనే సింహానికి సింహాసనం అంటూ ఏదీ ఉండదు. అది ఎక్కడ కూర్చుంటే అదే దాని సింహాసనం. దాని రాజసం అలాంటిది. మనం సింహం నుండి నేర్చుకోవాల్సినవి కొన్ని ఉన్నాయి.**

**ఎ) సింహం పెద్ద శక్తివంతమైనది కాదు కాని ధైర్యం కలిగినది :** అడవిలో మనం గమనిస్తే సింహం కన్నా బలమయిన వానిలో ఏనుగు, అడవి దున్న, ఖడ్గమృగం లాంటివి ఉన్నాయి. కానీ వీటి వేటికీ సింహానికున్న ధైర్యం లేదు. ఎంత పెద్ద జంతువు నైనా సింహం అవలీలగా పడదోస్తుంది. కళ్ళు మూసుకొని ఎదుటి జంతువుపై దుముకుతుంది. ఏది ఏదయినా తరువాత చూద్దాంలే అంటూ. ఈ ధైర్యమే సింహాన్ని అడవికి మృగరాజుని చేసింది. ఈ అంశం మనకు ఏమి బోధిస్తుందో తెలుసా? మనం ఆరడుగులు, ఏడడుగులు, వంద కేజీలు ఉండటం కాదు, ఏ పని చేయడానికైనా ధైర్యం ఉండాలి. మనం ఎంత బలవంతులం అనేది కాదు, మనం ఎంత ధైర్యవంతులం అనేది ఏటిట్యూడ్. ఈ ధైర్యమే మనలో నలుగురిలో గుర్తింపు తెచ్చి పెడుతుంది. మొక్కవోని ధైర్యం గొప్పవాళ్ళని చేస్తుంది.

**బి) వందశాతం ఫోకస్ :** సింహం రోజూ వేటకి వెళ్ళదు. బాగా ఆకలి వేసినపుడు మాత్రమే వేటాడుతుంది. ఒక మంచి అవకాశం కొరకు ఎదురు చూస్తుంది. వచ్చిన అవకాశాన్ని అస్సలు జారవిడుచుకోదు. వేటాడేటపుడు వందశాతం ఫోకస్ పెడుతుంది. ఎంతటి ఫోకస్ అంటే చురుకుదనం, టార్గెట్ రీచ్ కావడం, గర్జించడం వెరశి ఎదుటి జంతువు ఎంతటి బలమైనదప్పటికీ దాని ధైర్యం పోగొట్టి తనకు లొంగిపోయేటట్లు చేసేస్తుంది. మన జీవితంలో కూడా మనం బాగుపడే ఛాన్స్ లేదా అదృష్టం రోజూ రాదు. ఛాన్సులు చాలా స్వల్పం. కానీ ఒక మంచి అవకాశం వస్తే దానిని పట్టుకొని మనం మన జీవితాన్ని మార్చుకోవాలి. జీవితంలో స్థిరపడాలి. సింహంలాగా చేసేపనిపై వందశాతం దృష్టి పెట్టాలి. ఇలా పెడితే మనం ఏ రంగంలో అయినా సక్సెస్ అవుతాము.

**సి) ఒంటరి సింహం :** సింహాలు గుంపులుగా జీవిస్తాయి. కానీ వేటాడేటప్పుడు ఒక్కటే తన ధైర్యాన్ని ప్రదర్శిస్తుంది. కనుకనే మనం సింహబలుడు అంటాం. ఒక్కటే పడదోశి తెచ్చుకొన్న జంతువుని సమూహంతో కలిసి తింటుంది. అంటే మనం ఒక లక్ష్యాన్ని సాధించడానికి, ఒక మంచిపని చేయటానికి మనవెంట అందరూ రావలసిన పనిలేదు. ఎదుటివారు, వెనకవారు, చుట్టుముట్టు ఉన్నవారు అందరినీ కలుపుకొని వెళ్ళవలసిన అవసరం లేదు. నీవు అనుకున్నావా? చేసేది చేసేయి. అది నీ ఉన్నత లక్ష్య సాధనకు ఉపయోగపడాలి. అంటే ఇక్కడ మీరు మీరే, మీ కలలు మీవే, చేసే ప్రయాణం, పోరాటం మీదే. అది కూడా ఒంటరిగానే మొదలు పెట్టండి. తరువాత ప్రపంచమే మీ వెంట వస్తుంది. మీరు ట్రెండ్ సెట్టర్ అవుతారు. ఇక్కడ కావలసింది సింహం లాగా ధైర్యం.

**సింహం సహజలక్షణాలే దానిని అడవికి అధిపతిని చేసాయి. సింహం నుండి మనం నేర్చుకోవాల్సినవి కొన్ని ఉన్నాయి. వాస్తవానికి సింహం పెద్ద శక్తివంతమైనది కాదు, కాని ధైర్యం కలిగినది. ఎంత పెద్ద జంతువు నైనా అది అవలీలగా పడదోస్తుంది. మీరు అసాధారణ తెలివితేటలు, ర్యాంకులు సాధించినవారు కానవసరం లేదు... చేసేపనిపై దృష్టి పెట్టాలి, క్రమశిక్షణతో, సరయిన సమయంలో 100 శాతం ప్రయత్నం ఇవ్వడం ద్వారా ఎంత పెద్ద పరీక్షలోనైనా విజయం సాధించవచ్చు. గుర్తుంచుకోండి మనం మాట్లాడకూడదు, మని పని మాట్లాడాలి.**



**డి) సింహగర్జన :** సింహ గర్జన భయంకరంగా ఉంటుంది. చెవులు చిల్లులు పడతాయి. భయం వేస్తుంది. దీని అర్థం నేను వచ్చాను, నేను వేటాడుతున్నాను అని అందరికీ తెలియపరచడం. సింహం వేటాడటం ద్వారానే తన చుట్టూ ఉన్న ప్రపంచానికి తెలియజేస్తుంది. పని ద్వారానే తనేంటో చెపుతుంది. మన జీవితంలో కూడా మనం మాట్లాడకూడదు. మని పని మాట్లాడాలి. మన టాలెంట్ మాట్లాడాలి. మనం సాధించిన విజయాలు మాట్లాడాలి. పదిమంది పదేళ్ళు కథలు కథలుగా చెప్పుకోవాలి. తరతరాలకి మన విజయగాథలు చెప్పుకోవాలి. అంటే మనం ప్లాన్‌తో హార్డ్ వర్క్ చేయాలి. రేపు మీరు ఆఫీసర్ అయ్యారనుకోండి, నిజాయితీగా పనిచేస్తున్నారనుకోండి, మీకంటే ముందు మీ ఏటిట్యూడ్ మీరు పనిచేసే ప్రదేశానికి వెళ్ళిపోతుంది. ఇదీ గర్జన అంటే.

**ఇ) సింహం బాధపడదు :** సింహం మనలాగా బాధపడకపోవచ్చు. బాధ పడాలి అని దానికి తెలియకపోవచ్చు. కానీ వేటలో అది ఎన్ని గాయాల పాలయినా ఏడుస్తూ కూర్చోదు. మళ్ళీ లేస్తుంది. మళ్ళీ వేట మొదలుపెడుతుంది. మళ్ళీ మళ్ళీ విజయం సాధిస్తుంది. ఇది నేర్పే పాఠం చెప్పనా? మనలను ఎన్నిసార్లు జీవితం పడేసినా, సింహంలాగా మళ్ళీ లేచి ముందుకు సాగాలి. ఫెయిల్యూర్స్ అనేవి బ్యాక్ స్టెప్ కాదు, నెక్స్‌ట్ స్టెప్ అని సింహం మనకు నేర్పుతుంది. కష్టాల తర్వాతే మనిషి రాటు తేలుతాడు. అలానే జపాన్‌లో ఒక సామెత ఉంది. “ఏడుసార్లు కింద పడినా, ఎనిమిదవసారి లేవాలి, గెలవాలి”.

**ఎఫ్) సింహం సమయం :** సింహాలు గంటల తరబడి చెట్లకింద సేద తీరుతుంటాయి. నిద్ర పోతుంటాయి. మీరనవచ్చు, తిన్నది అరగటానికి అలా చేస్తున్నాయి అని. కానీ అలా కాదు, గంటలు గంటలు చెట్ల నీడలో అవి పడుకోవటానికి కారణం తదుపరి వేటకు శక్తిని కూడదీసుకుంటున్నాయని దాని అర్థం. మనలో చాలామంది నిరంతరం బిజీగా, గజిబిజిగా ఉంటారు. సాధనా ఫలితాలు శూన్యం. అలా కాదు, అదనుచూసి దెబ్బ కొట్టాలి. ఇది సింహం నుండి మనం నేర్చుకోవాలి. సరయిన సమయంలో 100శాతం ప్రయత్నం ఇవ్వడం ముఖ్యం. అందుకనే నడిస్తే సింహం లాగా నడవాలి, సింహంలా వేటాడాలి, సింహం సైలెన్స్‌గా ఉంటే అది దాని పవర్ అని అర్థం చేసుకోవాలి.

**జి)సింహరాశి:** సింహరాశి వారిని ధైర్యవంతులంటారు. ప్రాచీన గ్రీకులు నక్షత్రరాశి ఆకారాన్ని లియోతో అనుసంధించారు. కారణం ధైర్యం మరియు గొప్పతనం. హెర్క్యులస్ అనే వీరుడు మరియు సింహానికి జరిగిన రణరంగానికి గుర్తుగా సింహరాశి వచ్చింది. ఈ సింహరాశి వారు క్రమశిక్షణకు, ఆరోగ్యానికి, సమయపాలనకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. సింహరాశికి అధిపతి సూరీడు.

**హెచ్) సింహస్వప్నం :** సింహాన్ని చూస్తే ఏనుగుకి భయం. ఏనుగు కుంభస్థలాన్ని కొట్టి దాని మెదడుని అపహరిస్తుంది సింహం. కనుక ఏనుగు తన కలలో సింహం వచ్చినా తట్టుకోలేదట. మారీచుడు ఒకసారి రాముడి దెబ్బతిని పరుగులు తీసాడు. అది మొదలు ‘రా’ అంటే, రాముడు వస్తున్నాడని భయపడేవాడట. ఇలాంటి సందర్భంలోనే సింహస్వప్నం అనే పదం పుట్టింది.


**ఐ)సింహద్వారం :** శౌర్యం, పరాక్రమంలో సింహం మేటి. శత్రువును ఇది ఎదుర్కోవటంలో ఇది వెనకనుండి రాదు. నేరుగానే ఎదుర్కొంటుంది. పులి అనుకోండి, మాటువేశి పడదోస్తుంది. కాని సింహం ధైర్యంగా ఎదుర్కొంటుంది. దానిది రాచమార్గం. కనుకనే ఇంటికి లేదా కోటకు ప్రధాన ద్వారాన్ని సింహద్వారం అంటాం.

ఇలా చెప్పుకుంటూపోతే, సింహం నుండి మనం నేర్చుకునేవి చాలా ఉన్నాయి. **కనుక మనం బలహీనులం కాదు, ధైర్య వంతులం, సింహంలా ధైర్యం తెచ్చుకోండి. ... మీరనుకున్న ప్రతి పనీ అయి తీరుతుంది.**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## విద్య, ఉద్యోగ సమాచారం




### సీటెట్ ఫిబ్రవరి 2026 నోటిఫికేషన్

సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) 2026 ఫిబ్రవరి నోటిఫికేషన్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కేవీఎస్, ఎన్‌వీఎస్, సెంట్రల్ స్కూళ్లు, సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలల్లో, కేంద్ర ప్రభుత్వం పరిధిలోని స్కూళ్లలో టీచర్లుగా కొనసాగాలనుకునే వారికి నిర్వహించే కీలకమైన అర్హత పరీక్ష. ఈ పాఠశాలల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతులకు బోధించాలంటే తప్పనిసరిగా సీటెట్‌లో అర్హత సాధించాలి. ఈ పరీక్షను సీబీఎస్సీ ఏటా రెండు సార్లు నిర్వహిస్తుంది. ఫిబ్రవరి 2026కి సంబంధించి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ప్రారంభమైనాయి.

**రెండు పేపర్‌లు**

సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) ఫిబ్రవరి-2026 పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి, రెండో పేపర్ 6వ నుంచి 8వ తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్‌కు లైఫ్ లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. ఈ పరీక్ష దేశ వ్యాప్తంగా ఉన్న 20 భాషలలో నిర్వహిస్తారు.

**అర్హతలు**

ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలంటే.. పేపర్ 1కు ఇంటర్మీడియట్‌తో పాటు డీఈఎల్ఈడీ లేదా బీఈఎల్ఈడీలో ఉత్తీర్ణత పొందాలి. పేపర్ 2కు డిగ్రీ డీఈడీ (ప్రత్యేక విద్య), బీఈడీ, బీఈడీ (ప్రత్యేక విద్య), / బీఎస్సీఈడీ/ బీఏఈడీ/ బీఎస్సీఈడీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఈ అర్హతలున్నవారు ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్ 18, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు రుసుము కింద జనరల్/ ఓబీసీ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు ఏదైనా ఒక పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.1200 చొప్పున చెల్లించాలి. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు ఏదైనా ఒక పేపర్కు రూ.500, రెండు పేపర్లకు రూ.600 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.

సీటెట్ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఫిబ్రవరి 8, 2026వ తేదీన నిర్వహిస్తారు. పేపర్ 1 ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్ 2 మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తారు.



# ఇండియన్ పాలిటి ప్రాథమిక విధులు

## ప్రాథమిక విధులు
(Fundamental Duties)

- "విధి" అనగా ఒక వ్యక్తి ఇతరులకోసం నిర్వర్తించవలసిన పని లేదా బాధ్యత అని అర్థం.
- సామాజిక జీవనంలో వ్యక్తుల మధ్య పరస్పర అవగాహన, నమ్మకం, గౌరవం అనేవి ఉదాత్తమైన మానవీయ పరిపక్వతా లక్షణాలుగా పేర్కొంటారు. సమాజం ద్వారానే వ్యక్తి అన్ని లక్షణాలను, స్వభావాలను అలవర్చుకుంటాడు. అలాగే, అనేక ప్రయోజనాలు పొందుతాడు.
- పౌరుల హక్కులు మరియు కర్తవ్యాలు పరస్పర సంబంధితాలు, విడదీయరానివి అయినప్పటికీ, అసలు రాజ్యాంగంలో ప్రాథమిక కర్తవ్యాలు (విధులు) లేకుండా కేవలం ప్రాథమిక హక్కులనే పొందుపరిచారు. అంటే, రాజ్యాంగ రూపశిల్పులు పౌరుల కర్తవ్యాలను రాజ్యాంగంలో చేర్చడం అవసరం అని భావించలేదు. అయితే, వారు రాష్ట్ర కర్తవ్యాలను రాజ్య విధాన ఆదేశక సూత్రాల (Directive Principles of State Policy) రూపంలో చేర్చారు. తరువాత 1976లో పౌరుల ప్రాథమిక కర్తవ్యాలు రాజ్యాంగంలో చేరాయి. 2002లో మరొక ప్రాథమిక కర్తవ్యాన్ని కూడా జోడించారు.
- భారత రాజ్యాంగంలోని ప్రాథమిక కర్తవ్యాలు మాజీ సోవియట్ యూనియన్ (USSR) రాజ్యాంగం నుండి ప్రేరణ పొందాయి. గమనించదగ్గ విషయమేమిటంటే, USA, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి ముఖ్య ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాల్లో పౌరుల కర్తవ్యాల జాబితా ప్రత్యేకంగా లేదు. ప్రపంచంలో జపాన్ రాజ్యాంగమే పౌరుల కర్తవ్యాలజాబితా కలిగిన ఏకైక ప్రజాస్వామ్య రాజ్యాంగం. మరోవైపు, సామ్యవాద దేశాలు హక్కులు మరియు కర్తవ్యాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చాయి. అందుకే మాజీ USSR రాజ్యాంగం పౌరుల హక్కులు, స్వేచ్ఛలు, వారి కర్తవ్యాలు, బాధ్యతలతో విడదీయరానివని ప్రకటించింది.

**స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసులు**

- 1976లో, అంతర్గత అత్యవసర పరిస్థితి (1975-77) సమయంలో పౌరుల కర్తవ్యాల అవసరం ఎక్కువగా అనిపించడం వలన, కాంగ్రెస్ పార్టీ సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. పౌరులు హక్కులను అనుభవించడంతో పాటు కర్తవ్యాలను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఈ కమిటీ ప్రాముఖ్యంగా పేర్కొంది.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సిఫారసులను ఆమోదించి 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976 ద్వారా కొత్త భాగాన్ని Part IVA రాజ్యాంగంలో చేర్చింది. ఈ భాగంలో అర్టికల్ 51A కింద మొదటిసారిగా పది ప్రాథమిక విధులు ప్రవేశపెట్టబడ్డాయి. అయితే కమిటీ సూచించిన కొన్ని అంశాలను ప్రభుత్వం అంగీకరించలేదు. అవి:

1. ఏ కర్తవ్యాన్ని పాటించకపోతే శిక్షలు లేదా జరిమానాలు విధించడానికి పార్లమెంట్‌కు అధికారం ఇవ్వాలి.
2. అలాంటి శిక్షలను ప్రశ్నిస్తూ ఏ పౌరుడూ న్యాయస్థానాన్ని ఆశ్రయించకూడదు.
3. పన్నులు చెల్లించడం కూడా ఒక ప్రాథమిక కర్తవ్యంగా ఉండాలని సూచించింది.

**విధుల ప్రాముఖ్యత**

- విధులు సమాజ వికాసం, దేశాభివృద్ధికి, సామాజిక స్పృహ కల్పించడానికి దోహదం చేస్తాయి. దేశ ఐక్యతను, సమగ్రతను పెంపొందిస్తాయి. ప్రాథమిక హక్కులనే కాయలు విధులుగా పరిపక్వం చెందినప్పుడే సమాజ జీవనం ఫలప్రదం అవుతుంది.

**విధులు - రకాలు**


- సాధారణంగా విధులను రెండు రకాలుగా వర్గీకరిస్తారు. అవి.

1. నైతిక విధులు
2. చట్టబద్ధమైన విధులు

- నైతిక విధులు అనగా ప్రజల యొక్క నైతిక విలువలపై, సామాజిక స్పృహపై ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, పెద్దలను మరియు ఉపాధ్యాయులను గౌరవించడం, అభాగ్యులను, విధివంచితులను ఆదుకోవడం, మొదలగునవి.
- చట్టబద్ధమైన విధులు అనగా సమాజంచేత ఆమోదించబడి, ప్రభుత్వంచేత గుర్తించబడిన బాధ్యతలు. వీటిని ఉల్లంఘిస్తే శిక్షార్హులు అవుతారు. ఉదాహరణకు,ట్రాఫిక్ నియమాలను పాటించడం, పన్నులను సక్రమంగా చెల్లించడం,మొదలగునవి.

**ప్రాథమిక విధులు**

- ప్రతి పౌరుడు దేశంపట్ల, తన తోటి పౌరుల పట్ల కొన్ని కనీస బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుంది. ప్రతిపత్తి కల్పించడం చేత వీటిని ప్రాథమిక విధులు అంటారు.
- వీటిని రష్యా రాజ్యాంగం నుండి గ్రహించారు. మౌలిక రాజ్యాంగంలో ప్రాథమిక విధుల ప్రస్తావన లేదు. ఐతే 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలోని 4-4 భాగం, నిబంధన 51-Aలో పొందుపరిచారు. ప్రారంభంలో పది ప్రాథమిక విధులు ఉండేవి. విశ్వ మానవ హక్కుల ప్రకటన 1948లోని అధికరణ 29(1). అలాగే అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల ఒప్పందం ప్రవేశికలో కూడా ప్రాథమిక విధుల ప్రస్తావన ఉంది.
- 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా మరొక విధిని రాజ్యాంగంలో చేర్చడం ద్వారా వీటి సంఖ్య




పదకొండుకు పెరిగింది. ఈ సవరణ 12 డిసెంబర్ 2002 నుంచి అమల్లోకి వచ్చింది.

గమనిక : జనవరి 3, 1977 నుంచి 10 ప్రాథమిక విధులు అమలులోకి వచ్చాయి. ఈ రోజును ప్రాథమిక విధుల దినోత్సవంగా పరిగణిస్తారు.

**ప్రాథమిక విధులు** (Article 51A)

ప్రతి భారత పౌరుడి ముఖ్య ప్రాథమిక విధులు

(1)రాజ్యాంగాన్ని ఆచరించడం మరియు దాని ఆదర్శాలు, రాజ్యాంగ సంస్థలు, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించడం.

(2)స్వాతంత్ర్య సంగ్రామాన్ని ప్రేరేపించిన ఉన్నత ఆదర్శాలను ఆదరించడం మరియు అనుసరించడం.

(3)భారతదేశ సార్వభౌమత్వం, ఏకత్వం, సమగ్రతను కాపాడడం.

(4)అవసరమైతే దేశ రక్షణ చేయడం మరియు జాతీయ సేవ చేయడం.

(5)మత, భాష, ప్రాంతీయ వైవిధ్యాలను అధిగమించి ప్రజలందరిలో సౌభావ్యత,సోదరభావం పెంపొందించడం, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఆచారాలను విడనాడడం.

(6)దేశపు సమ్మిళిత సంస్కృతిక వారసత్వాన్ని విలువ చేయడం, సంరక్షించడం.

(7) అరణ్యాలు, సరస్సులు, నదులు, వన్యప్రాణులు వంటి ప్రకృతిని రక్షించడం,మెరుగుపరచడం మరియు జీవరాశుల పట్ల కరుణ చూపడం.

(8)శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం, ప్రశ్నించే ధోరణి, సంస్కరణ భావాన్ని అభివృద్ధి చేయడం.

(9)ప్రజా ఆస్తిని రక్షించడం మరియు హింసను త్యజించడం.

(10)వ్యక్తిగతంగా, సమూహపరంగా ప్రతి రంగంలో ఉత్తమత సాధించడానికి కృషి చేయడం, తద్వారా దేశ ప్రగతిని పెంపొందించడం.

(11) 6 నుండి 14 ఏళ్ల వయస్సు గల తన సంతానం లేదా సంరక్షణలో ఉన్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం. (2002 లో 86వ సవరణతో చేర్చారు )

**ప్రాథమిక విధుల లక్షణాలు**

1. వీటిలో కొన్ని నైతిక విధులు , కొన్ని పౌర విధులు . ఉదాహరణకు
   - స్వాతంత్ర్య సంగ్రామ ఆదర్శాలను ఆదరించడం - నైతిక కర్తవ్యం
   - జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించడం - పౌర కర్తవ్యం
2. ఇవి భారతీయ సంప్రదాయం, పురాణాలు, మతాలు, ఆచారాలలో భాగమైన విలువలను ప్రతిబింబిస్తాయి.
3. పౌరుల హక్కులు విదేశీయులకు కూడా వర్తించగలిగే కొన్ని ఉన్నప్పటికీ, ప్రాథమిక కర్తవ్యాలు కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తిస్తాయి.
4. రాజ్యాంగం వీటిని న్యాయపరంగా అమలు చేయదగినవిగా చేయలేదు (non-justiciable). వీటి అమలుకు ప్రత్యక్ష న్యాయపరమైన శిక్షలు లేదా చర్యలు రాజ్యాంగంలో లేవు. అయితే, పార్లమెంట్ చట్టం ద్వారా వాటికి అమలు చేయగలదు.

**ప్రాథమిక విధులు - సుప్రీంకోర్టు తీర్పులు**

**శ్యాం నారాయణ్ చౌక్సీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (2003)**

- జాతీయ పతాకాన్ని ప్రైవేట్ వ్యక్తులు ప్రచారం కోసం వినియోగించరాదని ఈ కేసులో సుప్రీం కోర్టు పేర్కొంట్ అలాగే చలనచిత్రం వంటి ప్రసార మాధ్యమాల్లో సన్నివేశ సమయాలలో జాతీయ గీతాన్ని ఉపయోగించరాదని తీర చెప్పింది. అయితే 2016లో సినిమా హాళ్ళలో సినిమా ప్రారంభం ముందు జాతీయ గీతాన్ని వినిపించాలని పేర్కొంది

**బిజోయ్ మాన్యువల్ Vs కేరళ (1986)**

- జాతీయ గీతాన్ని తప్పనిసరిగా ఆలపించవలసిన అవసరం లేదని ఈ కేసులో సుప్రీం కోర్టు పేర్కొంది. జాతీయ ఆలాపన అనేది వారి మత విశ్వాసాలకు విరుద్ధం అయితే దానికి మినహాయింపు ఉంటుంది. అయితే జాతీయ గీతాని ఆలపించినప్పుడు అందరూ గౌరవ సూచికంగా నిలబడాలని పేర్కొంది.

**అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ Vs స్టూడెంట్ యూనియన్ (2002)**

- ప్రాథమిక విధులు విస్మరించరాదని. అది దేశ సమగ్రతకు, సామాజిక జీవనానికి ఆదర్శంగా ఉంటాయని పేర్కొంది.

**డా. దాశరథి Vs ఆంధ్రప్రదేశ్**

- ఆస్థాన కవుల హెదా చెల్లదని ఈ కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.

**గ్రామీణ వ్యాజ్యాలు హక్కుల కేంద్రం Vs ఉత్తరప్రదేశ్ (1986)**

- పర్యావరణ పరిరక్షణలో ప్రాథమిక విధులను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది.

**నవీన్ జిందాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా** (2004)

- జాతీయ జెండాను ఎగరవేయడం భావ వ్యక్తీకరణ క్రిందికి వస్తుందని, పౌరులు స్వేచ్ఛగా జెండా ఎగురవేసే హక్కు ఉంటుందని పేర్కొంది.

**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP**
**9177323403**



## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ ఇటీవల యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ బృందం ప్రపంచ వ్యాప్తంగా బాలికా విద్యపై ఒక నివేదిక విడుదల చేసింది. దీనిప్రకారం బాలికలు మాధ్యమిక విద్యకు ఎంతమంది దూరంగా ఉన్నారు?

**13.3 కోట్లు**

❍ పపంచంలోనే తొలిసారిగా ఏ దేశం జన్యుపరంగా మార్పు చేయబడిన పంది నుండి జీవించి ఉన్న మానవునికి కాలేయం మార్పిడి చేసింది?

**చైనా** (71 ఏళ్ళ రోగి 171 రోజులు జీవించాడు)

❍ విక్రం సారాభాయ్‌తో కలిసి భారత అంతరిక్ష కార్యక్రమానికి పునాది వేసిన పద్మభూషణ్ గ్రహీత ప్రముఖ శాస్త్రవేత్త అనారోగ్యంతో ఇటీవల మరణించారు. అతనెవరు?

**ఏక్‌నాథ్ వసంత్ చిట్నీస్ (100)**

❍ భారతదేశంలో మొట్టమొదటి గాజు సస్పెన్షన్ కేబుల్ వంతెన బజరంగ్ సేతు పేరుతో 2025 చివరి నాటికి ఎక్కడ ప్రారంభించబడుతుంది?

**రిషికేష్ (ఉత్తరాఖండ్)**

❍ ఇటీవల పురావస్తు శాస్త్రవేత్తలు కువైట్‌లోని ఏ ద్వీపంలో దిల్మున్ నాగరికతకు చెందిన 4,000 సం.ల పురాతన ఆలయాన్ని కనుగొన్నారు?

**ఫైలాకా ద్వీపం**

❍ 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో యు-18 బాలురు & యు-18 బాలికల కబడ్డీ ఈవెంట్లలో ఏ దేశం బంగారు పతకాలు సాధించింది?

**భారత్**

❍ గ్లోబల్ ఫైర్ పవర్ (జిఎఫ్‌పి) ఇండెక్స్ 2025లో భారతదేశం ర్యాంక్ ఎంత?

**4వ స్థానం**

❍ ప్రపంచంలోనే అతిపెద్ద చిమ్మట అయిన అట్లాస్ మోత్ (అటాకస్ అట్లాస్) ఇటీవల ఏ రాష్ట్రంలో కనిపించింది?

**కర్ణాటక**

❍ గనుల త్రవ్వకాల్లో రాష్ట్రాల పనితీరును మెరుగు పరిచేందుకు భారత ప్రభుత్వం తొలిసారిగా గనుల, మైనింగ్ మంత్రిత్వశాఖ స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్-2025ను విడుదల చేసింది. (రాష్ట్రాలకు ఎ,బి,సి ర్యాంకులు ప్రకటించింది) అయితే 'ఏ' కేటగిరిలో ఉన్న రాష్ట్రాలు ఏవి?

**మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్**

❍ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ ట్రైన్ సిఆర్450ను ఏ దేశం ఇటీవల ఆవిష్కరించింది?

**చైనా**

❍ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ 2025లో చేరిన దేశాలు ఏవి?

**తువాలు, గాబన్, మర్షల్ ఐలాండ్స్, జింబాబ్వే, అర్మేనియా & తజకిస్థాన్**

❍ 2025లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ ఉత్తమ పర్యాటక గ్రామం ఏది?

**బ్లెడ్ స్లోవేనియా**

❍ ఇటీవల వార్తల్లో నిలిచిన రక్షం-చిట్కుల్ వన్యప్రాణి అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?

**హిమాచల్ ప్రదేశ్** (ఇటీవల ఇక్కడ అంతర్జాతీయ పక్షి వీక్షణ జరిగింది)

❍ ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం సమాన అవకాశ విధానాన్ని రూపొందించడానికి సుప్రీంకోర్ట్ నియమించిన కమిటీలో లింగ మార్పిడి హక్కుల కార్యకర్త లక్ష్మి పద్మశాలి నియమితులైనారు. ఆమెది ఏ రాష్ట్రం?

**కర్ణాటక**

❍ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 11వ ఎడిషన్ 2025 డిసెంబర్ 6 నుండి 9 వరకు ఎక్కడ జరుగుతుంది?

**ఛండీగఢ్**

❍16వ ఆర్థిక సంఘం నివేదిక సమర్పణకు ఎప్పటి వరకు పొడిగించారు?

**2025 నవంబరు 30**

❍ ప్రపంచవ్యాప్తంగా కూచిపూడిని ప్రోత్సహించినందుకు గౌరవ బ్రిటీష్ ఎంపైర్ మెడల్ ఎవరికి వచ్చింది?

**అరుణిమా కుమార్**

❍ అక్టోబరు 26 నుండి 28 వరకు నిర్వహించిన 22వ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు ఏ దేశంలో జరిగింది?

**మలేషియా**

❍ ఏడాది కాలంలో తెలంగాణలో 6,52,688 జననాలు నమోదయ్యాయి. 2023 జనవరి 01 నుండి డిసెంబరు 31 వరకు దేశవ్యాప్తంగా జిల్లాల వారీగా నమోదైన జనన మరణాల వివరాలతో పౌర నమోదు వ్యవస్థ తాజా నివేదికను కేంద్ర హోం శాఖ విడుదల చేసింది. దీనిలో మొదటి, చివరి స్థానంలో ఉన్న జిల్లాలు?

**హైదరాబాద్ (76,740), ములుగు (3,134)**



❍ ఇటీవల భారత దేశ అథ్లెట్ జావెలిన్ త్రో క్రీడాకారుడు భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాను కల్పించారు. అతనెవరు?

**నీరజ్ చోప్రా** (2016లో నాయబ్ సుబెదార్‌గా సైన్యంలో చేరాడు)

❍ 92 ఏళ్ళ వృక్తి పాల్ బియా ఇటీవల ఏ దేశానికి వరుసగా ఎనిమిదవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?

**కామెరూన్**

❍ భూమి నుండి 350 మీ. ఎత్తులో ఉన్న (1150 అడుగుల ఎత్తులో) ప్రపంచంలోనే మొట్టమొదటి స్కై స్టేడియంను ఏ దేశం నిర్మించనుంది?

**సౌదీ అరేబియా**

❍ భారత వైమానిక దళంలోని ఏ రెండు యుద్ధ విమానాలలో ప్రయాణించిన మొదటి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు?

**సుఖోయ్-30, రాఫెల్ ఫైటర్ జెట్**

❍ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి వార్షిక సర్వే ప్రకారం 2024-25 ఆర్థిక సం.లో భారతదేశం యొక్క విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన దేశాలు ఏవి?

**అమెరికా, సింగపూర్**

❍ 2025 ఉర్సులా గుయిన్ ప్రైజ్ ఫర్ ఫిక్షన్‌ను ఎవరు గెల్చుకున్నారు?

**వజ్ర చంద్రశేఖర్ (శ్రీలంక రచయిత)**

❍ ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ ఉంటుంది. అయితే ఒక వ్యక్తి ఏ మతాన్ని అనుసరిస్తున్నాడు. విశ్వాసం తదితర అంశాలు గోప్యత కిందకి వస్తాయని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా ఇటీవల వెల్లడించింది?

**రాజేంద్ర బిహారీ లాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి.**

❍ అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం మెక్ డొనాల్డ్స్ ఎక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటు చేసింది?

**హైటెక్ సిటీ (హైదరాబాద్)**లో 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో

❍ ఫైండింగ్ హోమ్ ఎగైన్ - అవర్ క్వెస్ట్ టు బిలాంగ్ అనే పుస్తక రచయిత ఎవరు?

**రిచాశర్మ**

❍ 400 సంవత్సరాల పురాతన హరప్పా కారవాన్ ఫైర్ (హరప్పా సైట్) ను పురావస్తు శాస్త్రవేత్తలు ఇటీవల ఏ రాష్ట్రంలో గుర్తించారు?

**గుజరాత్**

❍ వరదలకు సంబంధించి రియల్ టైమ్‌లో సమాచారం అందిస్తున్న భారత తొలి నగరంగా ఏది నిలిచింది?

**చెన్నై** (2025 అక్టోబరులో అమలులోకి వచ్చింది)

❍ కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా ఎవరిని నియమించింది?

**రంజనా ప్రకాశ్ దేశాయ్**

❍ ఇటీవల కేంద్ర జలసంఘం (సిడబ్ల్యుసి) వెలువరించిన నివేదిక ప్రకారం భారతదేశంలోని హిమానీ నదీ సరస్సుల నీటి విస్తీర్ణం ప్రాంతం 2011 నుండి 2025 మధ్య ఎంత శాతం పెరిగింది?

**27%**

❍ ఇటీవల భారత్‌ను సందర్శించిన కాన్‌స్టాన్షన్స్ కాంబస్ ఏ దేశ విదేశాంగ మంత్రి

**సైప్రస్**

❍ సఖారా ప్రైజ్ 2025 ఎవరికి వచ్చింది?

**అడ్రైజ్ పోక్టోజట్ & మ్జియా అనుగ్లోబెలి**

❍ సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత నియమితులయ్యారు. ఆయన ఎప్పటి వరకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తారు?

**2025 నవంబరు 24 నుండి 2027 ఫిబ్రవరి 09 వరకు**

❍ స్విస్ టెక్ సంస్థ ఐక్యూ ఎయిర్ నివేదిక ప్రకారం, ఇటీవల అక్టోబరు 2025 అత్యంత కలుషిత నగరంగా నిలిచిన నగరం ఏది?

**లాహోర్ (పాకిస్తాన్), ఢిల్లీ & కోల్‌కత్తా**

❍ లిథువేనియన్ రచయిత జరోస్లావాస్ మెల్నికాస్ రచించిన ది లాస్ట్ డే ను కేంద్ర సాహిత్య అకాడమి హిందీలోకి ఏ పేరుతో అనువదించింది?

**యాటిమ్ దిన్**

❍ ఆసియాలో 11వ సభ్యదేశంగా చేరిన దేశం ఏది?

**తైమూర్ లెస్టె**

47వ సమావేశం అక్టోబరులో మలేసియాలో జరిగింది. థీమ్ - ఇన్‌క్లూజివిటీ & సస్టెనబిలిటీ 48,49 సమావేశాలు 2026లో ఫిలిప్పీన్స్‌లో

❍ అలసానె ఔట్టరా ఏ దేశ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికయ్యారు?

**ఐవరీ కోస్ట్**

❍ జిఐ ట్యాగ్ చేయబడిన ఇండి & పులియాకుడి నిమ్మకాయలను భారతదేశం తొలిసారిగా ఏ దేశానికి ఎగుమతి చేసింది?

**యుకె** (ఇండి-2023 లో జిఐ ట్యాగ్, కర్ణాటక పులియ - 2025 ఏప్రిల్‌లో తమిళనాడు)

❍ పౌర పాలన (సిటిజన్ గవర్నెన్స్)ను మెరుగుపరచడం లక్ష్యంగా రియల్ టైమ్ ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఏ రాష్ట్రం ప్రారంభించింది?

**తెలంగాణ**

❍ ట్రకోమా రహిత దేశంగా ఫిజీని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల ప్రకటించింది. ఫిజీతో కలిపి ఇప్పటివరకు ఎన్ని దేశాలు ట్రకోమా రహితంగా దేశాలుగా గుర్తింపు పొందాయి? **26**

❍ అణుశక్తి నడిచే అండర్ వాటర్ డ్రోన్ పొసిడాన్‌ను ఇటీవల పరీక్షించిన దేశం ఏది? **రష్యా**

❍ రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ సమైక్యతా దినోత్సవం) ఏ రోజున నిర్వహిస్తారు?

**అక్టోబరు 31,** (ఇది 150వ జయంతి సర్దార్ వల్లభాయ్ పటేల్)

❍ ప్రపంచంలోనే మొదటి అరుదైన తెల్ల సైబీరియన్ లింక్స్ ఏ దేశంలో కనిపించింది?

**స్పెయిన్**

❍ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఇటీవల తక్కువ ఉద్గారాల అడ్వాన్స్‌డ్ పిస్టల్ ఇంజిన్ విడిభాగాల యూనిట్‌ను ఎక్కడ ప్రారంభించింది?

**హైదరాబాద్**



ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

టెట్, డిఎస్సీ, గ్రూప్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, పోలీస్ జాబ్స్ మొదలగు కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు ఉపయోగం

# జనరల్ సైన్స్- జీవశాస్త్రం

## కంటెంట్

**1.** విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక ,క్రియాత్మక ప్రమాణాలు
1. మూత్రనాళాలు 2. మూత్రపిండం
3. నెఫ్రాన్స్ 4. న్యూరాన్స్

**2.** జీర్ణ వ్యవస్థ లో వుండే ప్రధాన అవయవం
1. ఆహార వాహిక 2. జీర్ణాశయం
3. చిన్నప్రేగు 4. ఆహారనాళం

**3.** మానవ శరీరంలో మిశ్రమ గ్రంధి అనునది ఏది
1. క్లోమము 2. కాలేయం
3. పిట్యూటరీ 4. థైరాయిడ్

**4.** రక్తములోని హిమోగ్లోబిన్ తయారీకి క్రింది ఎలిమెంట్ అవసరం
1. ఐయోడిన్ 2. మేగ్నెసియం
3. కాల్షియమ్ 4. ఐరన్

**5.** ఎనర్జీ కరెన్సీ అని దేనిని పిలుస్తారు
1. ఎటిఎం 2. పిటిఎం
3. ఏటీపీ 4. పిటిపి

**6.** మానవునిలో వుండే నిరూపయోగ అవయవాల సంఖ్యా దాదాపుగా
1. 180 2. 160
3. 120 4. 60

**7.** క్రింది వాటిలోసరైన మానవ పరిణామ క్రమాన్ని గుర్తించండి
1. అస్ట్రాలోపీథికస్-హోమోహాబిలున్-హొమొ ఎరెక్ట్స్ -హొమోనియండిరెంన్సిస్- క్రోమోగ్నాన్- హొమో సేపియెన్స్- దయాపీథికస్- రామపీథికస్
2. దయాపీథికస్- రామపీథికస్ - అస్ట్రాలోపీథికస్ - హొమోహబిలుస్-హొమొఎరెక్ట్స్- హొమోని యండిరెంన్సిస్- క్రోమోగ్నాన్- హొమో సేపియెన్స్
3. హొమోహబిలుస్ -హొమొఎరెక్ట్స్- హొమోని యండిరెంన్సిస్- క్రోమోగ్నాన్- హొమో సేపియెన్స్ - దయాపీతికస్- రామపీథికస్- అస్ట్రాలోపీథికస్- హొమోహబిలుస్ -హొమొఎరెక్ట్స్
4. హొమో సేపియెన్స్ - క్రోమోగ్నాన్ ు హొమోని యండిరెంన్సిస్- హొమొఎరెక్ట్స్- హొమోహబిలుస్ - అస్ట్రాలోపీథికస్ - రామ పీథికస్- దయాపీథికస్

**8.** మానవుని దంత ఫార్ములా
1. 2/2 , 1/1, 2/2 ,3/3
2. 2/2 , 1/2, 2/2, 3/3
3. 2/2 , 1/3, 2/2 , 3/3
4. 2/2, 1/4, 2/2 , 3/3

**9.** దండకాణాలు, శంఖుకణాలు వుండే జ్ఞానేంద్రియం
1. చర్మము 2. ముక్కు
3. కన్ను 4. చెవు

**10.** ఏ క్రింది వాటిలో సరికానిది ఏది
1. న్యూరాన్స్ - 86 బిలియన్స్
2. నెఫ్రాన్స్- 2.4 మిలియన్స్
3. శంకుకణాలు మరియు దండకాణాలు - 6 మిలియన్స్ మరియు 120మిలియన్స్
4. రక్తకణాలు -10 మిలియన్స్

**11.** ఈ క్రింది వాటిలో మెదడు దశాబ్దము
1. 2010-2020 2. 1990- 2000
3. 2020 -2030 4. 2000-2010

**12.** మానవునిలో అతి చిన్న ఎముక
1. మాలియాస్ 2. ఇంకస్
3. స్టెప్స్ 4. ఫిమెర్

**13.** కామెర్ల వ్యాధిలో ఇన్ఫెక్షన్ అయే అవయువం
1. గుండె 2. క్లోమము
3. ఊపిరితిత్తులు 4. కాలేయము


**14.** ఈ క్రింది వాటిలో సరి కానిది ఏది
1. మూత్రపిండాలు - మెంబ్రేన్
2. మెదడు - మెనింజెస్
3. ఉపిరిత్తితులు - ప్లురా
4. గుండె - పెరికార్డియం

**15.** ఈ క్రింది వాటిలో సరికానిది ఏది
1. విశ్వ రక్త దాతలు - 0 బ్లడ్ గ్రూప్
2. విశ్వ రక్త గ్రహీతలు - AB బ్లడ్ గ్రూప్
3. ఎరిథ్రోబ్లాస్టఫీటలైసిస్ - Rh- బ్లడ్ గ్రూప్
4. హేమోఫిలియా - బ్లడ్ క్లాటింగ్

**16.** ఈ క్రింది వానిలో సరికానిది ఏది
1. స్థూలకాయం - తక్కువ కొవ్వులు
2. క్యాసియార్కర్ - పిండిపదార్థాలు
3. మారాస్మస్- పిండిపదార్థాలు మరియు ప్రోటీన్స్
4. అలసట - విటమిన్లు

**17.** మానవునిలో అతి పెద్ద రక్త నాళం
1. కరోనరీ రక్త నాళం
2. పుపుస సిరలు 3. పుపుసదమని
4. సిస్టమిక్ దమని

**18.** ఏ క్రింది వానిలో సరైన జతని గుర్తించండి
1. రెండు గదుల గుండె - చేపలు
2. మూడు గదుల గుండె - కప్పలు




3. నాలుగు గదుల గుండె - మానవుడు
4. పై అన్నియు

**19.** జ్ఞానం, ప్రజ్ఞ, ఆలోచన మరియు పరిశీలన కు సంబంధించిన మెదడు లోని భాగం
1. నాడిదండం 2. సెరిబ్రమ్
3. సిరిబెల్లుమ్ 4. పై అన్నియూ

**20.** మానవునిలోని రక్త నాళ్ళలో రక్తం గడ్డ కట్టకుండా ఉపయోగ పడే రసాయనం
1. హెమోగ్లోబిన్ 2. ఫైబ్రిన్
3. థ్రొంబిన్ 4. హెపారిన్

**21.** ప్రపంచ హృదయ (WORLD HEART DAY ) దినోత్సవం ఎప్పుడూ జరుపుకుంటారు
1. జూన్ 19. 2. జూలై 9
3. సెప్టెంబర్ 29 4. అక్టోబర్ 29

**22.** హైడ్రోపానిక్స్ ..అనగా
1. నేలల్లో మొక్కలు పెంచడం
2. కాంతి సమక్షంలో మొక్కలు పెంచడం
3. నీళ్ళలో మొక్కలు పెంచడం
4. నీళ్ళు, కాంతి మరియు ఖనిజాల సమక్షంలో మొక్కలను పెంచడం

**23.** అతి పెద్ద సజీవ వృక్షం ఏది.
1. యూకలిప్టస్ 2. సిక్వియో
3. సెదార్ 4. అశోక

**24.** మలేరియా అనే వ్యాధి ఈ క్రింది జీవి వల్ల కల్గును
1. దోమ 2. ప్లాస్మోడియం
3. పారామీసియం 4. పెరిప్లనాట

**25.** కొవ్వును నిలువ చేసే కణజాలం
1. లిగమెంట్ 2. టెండాన్
3. ఏరియోలార్ 4. అడిపోస్

**26.** ప్రోటీన్స్ నీ తయారు చేసే మూలకాలు
1. నూనెలు 2. అమినో ఆమ్లాలు
3. న్యూక్లిక్ ఆమ్లాలు 4. పిండి పదార్థాలు

**27.** కండరాల్లో ఉండే ప్రోటీన్
1. ముటాంట్ 2. మైయోసిన్
3. కేసిన్ 4. పెప్టిన్

**28.** జీవ ఇంధనం ఈ క్రింది మొక్కల నుండి విరివిగా లభించును
1. రాప్ సీడ్ 2. పొంగమియా
3. సోయా మరియు జట్రోప 4. అన్నియు

**29.** విభజన చెందని కణాలు
1. నాడి కణాలు 2. కండర కణాలు
3. ఎముక కణాలు 4. గ్రంధి కణాలు

**30.** విటమిన్లు ను మొదట కనుగొన్నది
1. కాసిమీర్ ఫంక్
2. ఎచ్ . జే. హాప్ కీన్స్
3. కెల్విన్ 4. రూథర్ఫోర్డ్

**31.** ప్రస్తుతం ఆసుపత్రులలో ఏ టీకా కార్యక్రమము అమలవుతుంది
1. ఇంద్రధనసు 2. ట్రిపుల్ యాంటిజెన్
3. పెంట వాక్సిన్ 4. సింగల్ వాక్సిన్

**32.** మానవునిలో ఆకలి అవుతూంది అని ఆలోచనను రేకేతించే హార్మోన్
1. పెప్సిన్ 2. ట్రీప్సిన్
3. లెప్టిన్ 4. గ్రెలిన్

**33.** శిలాజ వృక్షాలను గూర్చి చదివే శాస్త్రం
1. పెలియోంటలజీ 2. పేలియో జూలోజి
3. పేలియో బోటనీ 4. పేలినోలోజి

**34.** కుష్టు వ్యాధి ని కల్గించునది
1. బాక్టీరియా 2. వైరస్
3. ఫంగి 4. మైకోప్లాస్మా

**35.** మొక్కలతో సహజీవనం చేసే జీవి
1. రైజోపస్ 2. రైజోపొర
3. రైజక్టోనియా 4. రైజోబియం

**36.** మొక్క కణాలకు వుండి , జంతు కణాలకు లేని లక్షణం
1. పెరుగుదల 2. జీవక్రియ
3. ప్రత్యుత్పతీ 4. టోటి పొటెన్సీ

**37 .** ఫ్లైట్, ఫైట్ మరియు ఫ్రీజ్ రెస్పాన్స్ హార్మోన్ ఏది
1. అడ్రనిలిన్ 2. థైరాక్సిన్
3. ఇన్సులిన్ 4. పెన్సిలిన్

**38.** అతి మూత్ర వ్యాధి క్రింది హార్మోన్ లోపం వల్ల సంభవిస్తుంది
1. ఇన్సులిన్ 2. పెన్సిలిన్
3. వాసోలిన్ 4. వాసోప్రెషిన్

**39.** మొట్టమొదటి కేంద్రక పూర్వ జీవులను కలిగి ఉండే రాజ్యం
1. ప్రొటిస్టా 2. మొనీరా
3. శిలింద్రాలు 4. శైవలాలు

**40.** స్కర్వీ అనే వ్యాధి ఏ విటమిన్ లోపం వలన సంభవిస్తుంది
1. విటమిన్ A 2. విటమిన్ B
3. విటమిన్ C 4. విటమిన్ D

**41.** జన్యు శాస్త్ర పితామహుడు
1. మేండలిఫ్ 2. మెండల్
3. మోర్గాన్ 4. మెక్లింటన్

**42.** జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు
1. డార్విన్ 2. లామర్క్
3. మల్థూస్ 4. విస్మన్

**43.** మొదటి జీవులు ఉద్భవించిన ప్రదేశం
1. నింగి 2. నేల
3. నీరు 4. నిప్పు

**44.** క్రింది వాటిలో సరికానిది గుర్తించండి
1. తెల్ల విప్లవం - ప్రత్తి
2. ఆకుపచ్చ విప్లవం -గోధుమలు
3. నీలి విప్లవం - చేపలు
4. పసుపు విప్లవం - పప్పు దినుసులు

**45** ఆమ్లా వర్షాలకు కారణమయ్యే రసాయనాలు
1. ఫెర్రస్ , ఫెర్రిక్
2. సల్ఫ్యూరిక్ ,సల్ఫ్యురస్
3. మేగ్నెసియం , మాంగనీసు
4. కుప్రిక్ , క్యూపరస్

**46.** క్రింది వాటిలో గ్రీన్ హౌస్ గ్యాసెస్ ను గుర్తించండి
1. సి,ఎఫ్ ,క్లోరో ,$CO_2$ 2. సి,ఎఫ్ ,క్లోరో
3. సి,ఎఫ్ 4. క్లోరిన్

**47.** మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణం
1. యూరిక్ యాసిడ్ 2. యూరియా
3. యూరోక్రామ్ 4. నైట్రోజన్

**48.** మైక్రోస్కోపిక్ పోలీస్ మెన్ ఆఫ్ ది బాడీ అని పిలువబడే కణాలు
1. బెసోఫిల్స్ 2. అసిడోఫిల్స్
3. న్యూట్రోఫిల్స్ 4. థ్రొంబోసైట్స్

**49.** ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది
1. ఎర్రరకర్త కణాలు - 120 రోజులు
2. తెల్లరక్త కణాలు - 12 రోజులు
3. రక్త పల్కికలు - 10 రోజులు
4. నాడీకణాలు - 1200 రోజులు

**50.** తెలంగాణ రాష్ట్ర పుష్పం యొక్క శాస్త్రీయ నామం
1. ప్రోసోపిస్ 2. కెసియా
3. అజాడిరక్ట 4. మంజిఫెరా

**జవాబులు**

1.3 2.1 3.1 4.4 5.3 6.1 7.2 8.2 9.3 10.4
11.4 12.3 13.4 14.1 15.4 16.1 17.4 18.4
19.2 20.4 21.3 22.4 23.2 24.2 25.4 26.2
27.2 28.4 29.1 30.1 31.1 32.4 33.3 34.1
35.4 36.4 37.1 38.4 39.2 40.3 41.1 42.3
43.3 44.1 45.2
46.1 47.3 48.3
49.4 50.2

అనుకలి రాముడు
M.A, MSc, B.Ed.
సీనియర్ ఫ్యాకల్టీ
వనపర్తి.



APPSC,TGPSC UPSC CIVIL SERVICES EXAMS SPECIAL

# సామాజిక అవగాహన

**సామాజిక అవగాహన** (Social Awareness)

గ్రీకు తత్వవేత్త ఆరిస్టాటిల్ వివరణ ప్రకారం మానవుడు సంఘజీవి. సమాజం మానవ సంబంధాల పునాదులపై నిర్మితమైంది. సాంఘిక జీవనం అనేది మానవునికి సహజ సిద్ధంగాను, అవసరంకొద్ది ప్రాప్తిం చేది. సకల చరాచర జీవులకంటే మానవ జీవనం ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉంటుంది. మానవ సమాజాల మాదిరిగానే చీమలు, తేనెటీగలు వంటి క్రిమికీటకాలలో, జంతువుల్లో కూడా సమాజాలు ఉన్నప్పటికీ అవి వ్యవస్థీ కృతమైనవి కావు. ఒక క్రమ పద్ధతిలో పరిణామం చెందుతున్న మానవ సమాజాలు వ్యక్తికి సంపూర్ణ జీవనాన్ని ప్రసాదిస్తున్నాయి. వ్యక్తి సమాజం వల్ల ప్రభావితమవుతాడు. అంతేకాకుండా సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తాడు.

సమాజం-మానవుడు అనే అంశాలు విడదీయరానివి. మానవ ఆవిర్భావం జరిగి మిలియన్ సంవత్సరాలు అయినప్పటికీ మానవుని సామాజిక జీవనాన్ని క్రమబద్ధంగా అధ్యయనం చేయడమనేది ఆధునిక కాలంలో వెలుగులోకి వచ్చింది.

ఫ్రెంచ్ తత్వశాస్త్ర ఆగస్ట్ కామ్టే 1837లో సమాజ శాస్త్రం అనే పదాన్ని రూపొందించి ఆధునిక సమాజశాస్త్ర ఆద్యుడిగా పేరొందాడు. లాటిన్ భాషలోని సొసైటీస్, గ్రీకు భాషలోని లోగస్ అనే పదాల కలయిక వల్ల సోషియాలజీ (సమాజశాస్త్రం) అనే పదం ఆవిర్భ వించింది. ఈ శాస్త్రాన్ని మొదట సోషల్ ఫిజిక్స్ అని పిలిచేవారు. మానవ సామాజిక సంబంధాలను అధ్యయనం చేయడమే సమాజశాస్త్రం యొక్క ప్రధాన లక్ష్యం. సామాజిక అవగాహన అనగా మానవుడు తాను నివసిస్తున్న సమాజం పట్ల, సామాజిక సమస్యల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని, జ్ఞానాన్ని, స్పృహను, చేతనాన్ని కలిగి ఉండటం.

మెకైవర్ అనే సామాజిక శాస్త్రవేత్త వివరణ ప్రకారం సామాజిక సంబంధాల సాలెగూడును సమాజం అంటారు. అనగా సమాజంలోని సభ్యులు ఒకరితో మరొకరు తప్పనిసరిగా సామాజిక సంబంధాలను కలిగి ఉంటేనే దాన్ని సమాజం అంటారు. ఈ సామాజిక సంబంధాలే సామాజిక అవగాహనకు ప్రాతిపదిక. సమాజ శాస్త్రం ఇటీవల కాలంలోనే ఆవిర్భవించినప్పటికీ మానవుని సామాజిక జీవనం గురించి ఎన్నో వందల ఏండ్లకు పూర్వమే అనేకమంది తత్వవేత్తలు అధ్యయనం చేశారు. మానవుని సామాజిక జీవనానికి సంబంధించిన



క్రమబద్ధమైన చర్చలు మొదట గ్రీకు దేశానికి చెందిన తత్వవేత్తల నుంచి మొదలయ్యాయి.

ప్లేటో (క్రీ.పూ. 427-347), ఆరిస్టాటిల్ (క్రీ. పూ. 384-322) వంటి గ్రీకు తత్వవేత్తలు మానవుని సామాజిక జీవనానికి సంబంధించి తార్కిక పద్ధతిలో అనేక సిద్ధాంతాలను రూపొందించే ప్రయత్నం చేశారు.

మన దేశంలో క్రీస్తు పూర్వమే కౌటిల్యుని అర్ధశాస్త్రంలో మానవుని జీవనానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించారు. మానవుని సామాజిక, ఆర్థిక, రాజకీయ జీవనాన్ని క్రమబద్ధం చేసే అనేక సూత్రాలు, సిద్ధాంతాలను కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో పేర్కొన్నాడు. పాణిని మరియు పతంజలి వంటి భారతీయ తత్వవేత్తలు వారి రచనల్లో మానవుని సామాజిక జీవనానికి సంబంధించిన అనేక అంశాలను వివరిం చారు. 16వ శతాబ్దం వరకు మానవ సామాజిక జీవనా నికి సంబంధించి వాస్తవికమైన శాస్త్రీయ అధ్యయనాలు జరగలేదనే చెప్పవచ్చు.

16వ శతాబ్దానికి చెందిన మాకియవెల్లి రచించిన The Prince అనే గ్రంథం రాజ్యం, రాజకీయత అనే విష యాలను వాస్తవానికి దగ్గరగా చర్చించింది. ఇదే కాలానికి చెందిన సర్ థామస్ మోర్ అనే మరో తత్వవేత్త రచించిన యుటోపియా అనే గ్రంథం మానవుని దైనందిన సామాజిక సమస్యల గురించి వివరించింది. భారతదేశంలో 1920 నుండి సమాజశాస్త్రం వైజ్ఞానిక విష యంగా అభివృద్ధి చెందుతూ వస్తు న్నది. ఈ అభివృద్ధిలో రాధాకమల్ ముఖర్జీ, జి.ఎస్. ఘుర్యే, డీపీ ముఖర్జీ, ఎంఎన్.శ్రీనివాస్ వంటి సామాజిక శాస్త్రవేత్తల కృషి అనిర్వచనీయం.

అనేక మిలియన్ సంవత్సరాల క్రితం ఆరంభమైన జీవన యాత్రలో మానవుడు అనేక అటుపోట్లను ఎదుర్కొంటూ సంచార జీవనం గడుపుతూవేట, ఆహార సేకరణ, పశుపోషణ, మారక/పోడు వ్యవసాయం చివరకు స్థిర వ్యవసాయానికి చేరుకొని స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకొని సామాజిక జీవనం గడపటం వల్ల సామాజిక సంబంధాలు ప్రారంభమయ్యాయి. ఫలితంగా నూతన మానవ సమాజం అవతరించింది.

సమాజంలో మానవ కార్యకలాపాలు బహుముఖంగా ఉంటాయి. వీటిని అధ్యయనం చేయడానికిగాను ఆవిర్భవించిందే సమాజశాస్త్రం. 19వ శతాబ్దంలో ఆవిర్భవించిన సమాజశాస్త్రం 20వ శతాబ్దంలో వేగంగా అభివృద్ధి చెందింది, ప్రత్యేక బోధనాశాస్త్రంగా, స్థిరపడింది శాఖోపశాఖలుగా విస్తరించింది.

మానవుడు సంఘజీవి. మానవ జననం మొదలు మరణం వరకు వ్యక్తిని తీర్చిదిద్దేది సమాజమే. వ్యక్తి తన లక్ష్యాలను చేరుకోవడానికి సమాజం మీద పూర్తిగా ఆధారపడతాడు. అదే సమయంలో సమాజాభివృద్ధికి, ఔన్నత్యానికి తన వంతు కృషిని అందిస్తాడు. ప్రతి సమాజంలోనూ ఆ సమాజ సభ్యుల మధ్య విభిన్న పరస్పర చర్యలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి. సమాజ సభ్యుల మధ్య పరస్పర సామాజిక సంబంధాలు ఉండడం వల్ల పరస్పరాశ్రయులై ఉండటమే కాకుండా ఒకరికొకరు సహకార భావంతో మెలగుతారు. సమాజంలోని సభ్యులు తాము నివసించే ప్రాంతంలోని ఇతర సభ్యుల పట్ల సంఘటిత లేదా ఐక్య భావాన్ని కలిగి ఉంటారు. ఈ భావం వారిని ఆత్మీయులుగా ఉంచడానికి, ఒకరికొకరు కలిసికట్టుగా జీవించడానికి, మేము అనే భావనను, మనం అనే అనుభూతిని కల్పించడానికి దోహదపడుతుంది. తద్వారా సభ్యుల్లో సంఘీభావం ఏర్పడి సామరస్యంతో జీవించగలుగుతారు.

(మిగతా వచ్చేవారం...)



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

# ఎకానమి

APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి... )

**పారిశ్రామిక క్షేత్రాల ఆధునిక రూపాలు (ఇండస్ట్రియల్ పార్క్స్ కారిడార్స్ జోన్) -**

- ఎన్ఎమ్‌జడ్- నేషనల్ మానుఫాక్చరింగ్ జోన్
- ఎస్ఇజడ్ - స్పెషల్ ఎకనామిక్ జోన్... మొదలైనవి.

సమీక్ష : పారిశ్రామిక విస్తరణలో పారిశ్రామిక క్షేత్రాలు ప్రముఖ పాత్ర పోషించినప్పటికీ వాటి పురోగతి, ఉత్పత్తి, ఉపాధి లక్ష్యాలను సాధించటంలో కొంత మందకొడిగా ఉంది.

- పారిశ్రామిక క్షేత్రాలు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో ఎక్కువ విజయాన్ని సాధించాయి. అంటే ప్రాంతీయ అసమానతలను తగ్గించటంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేదని చెప్పవచ్చు.
- ఏది ఏమైనప్పటికి ఆర్థిక వ్యవస్థలో ముఖ్యంగా పారిశ్రామిక రంగ అభివృద్ధిలో పారిశ్రామిక క్షేత్రాలు తమ వంతు పాత్రను ప్రముఖంగా పోషించాయని చెప్పవచ్చు.

**నియమబద్ధమైన మార్కెట్లు :**

- వ్యవసాయ మార్కెట్‌లోని లోపాలను, మోసాలను అరికట్టడానికి 1951లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్లను నియమబద్ధమైన మార్కెట్లు అంటారు.
- ఈ నియమబద్ధమైన మార్కెట్లను క్రమబద్ధమైన మార్కెట్లు అని, రెగ్యులేటెడ్ మార్కెట్లు అని కూడా అంటారు.
- వీటి నిర్వహణకు ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది. దీనిలో రైతులు, వ్యాపారస్తులు, స్థానిక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.
- ఈ మార్కెట్లో కమిషన్ ఏజెంట్లకు లైసెన్సులు జారీ చేయడం, వ్యవసాయ వస్తువుల ధరలు ప్రకటించడం, తూనికలు, కొలతలు ప్రామాణీకరించడం, రైతులకు కావలసిన పరపతి, సాంకేతిక సదుపాయాలు కల్పించడం దీని లక్ష్యం.



- ఈ నియమబద్ధమైన మార్కెట్లు 1951లో దేశవ్యాప్తంగా 200 ఉంటే 2015 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 6746కి పెరిగి పని చేస్తున్నాయి.
- తెలంగాణలో 260 క్రమబద్ధ మార్కెట్లు పనిచేస్తున్నాయి.

**సూక్ష్మవిత్తం (మైక్రో ఫైనాన్స్) :**

- పేదవారితో బ్యాంకింగ్ అనే నినాదంతో సూక్ష్మవిత్తం ప్రాచుర్యం పొందింది. గ్రామీణ, పట్టణాలలోని పేదలకు స్వయం ఉపాధి లబ్దిదారులకు, చర మూలధన అవసరాలకు ఋణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చూడటమే కాకుండా పొదుపును ప్రోత్సహించడం సూక్ష్మ విత్తం లక్ష్యం.
- 2016-17లో 1.9 మిలియన్ల స్వయం సహాయక బృందాలకు 38000 కోట్ల విత్త/ఆర్థిక సహాయాన్ని అందించెను.

**లీడ్ బ్యాంక్ పథకం 1969 :**

- 1967లో గాడ్గిల్ కమిటి - ఏరియా అప్రోచ్ పద్ధతిలో లీడ్ బ్యాంకును సూచించెను.
- 1969లో నారిమన్ కమిటి బ్యాంకర్‌ల సంఘం, ఏరియా అప్రోచ్‌ను సమర్థిస్తూ లీడ్ బ్యాంక్ పథకమును సిఫారసు చేసెను.
- లీడ్ బ్యాంకు పథకాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1969 డిసెంబరులో ప్రవేశపెట్టింది.
- ఈ పథకం బ్యాంకులు, మరియు ఇతర అభివృద్ధి సంస్థల కార్యకలాపాలను వివిధ వేదికల ద్వారా సమన్వయం చేయడం ద్వారా ప్రవాహాన్ని / అభివృద్ధిని సాధించే లక్ష్యంగా పెట్టుకుంది.
- ప్రాధాన్యత రంగాలకు, ఇతర రంగాలకు గ్రామీణ రంగం యొక్క అభివృద్ధిలో బ్యాంకుల పాత్రను ప్రోత్సహించడానికి జిల్లాలో కార్యకలాపాలను సమన్వయం చేయటం కోసం ఒక నిర్దిష్ట బ్యాంకుకు జిల్లా లీడ్ బ్యాంకు బాధ్యతను అప్పగించారు.
- ప్రతీ జిల్లాకు ఒక జాతీయ బ్యాంకును / ప్రవేటు బ్యాంకును లీడ్ బ్యాంకుగా నియమించెను.
- ఇది జిల్లాలోని ఇతర బ్యాంకులను కలుపుకొని / సమన్వయపరుస్తూ జిల్లాలోని వ్యవసాయ పరపతి అవసరాలను తీరుస్తుంది.
- దీని సమయాధికారం 5 సం.లు ఉంటుంది. అయితే ఇటీవల దీని వ్యవధిని 3 సం.లకు తగ్గించారు.
- ఇది దేశ వ్యాప్తంగా 380 జిల్లాలలో ప్రారంభమై 580 జిల్లాలకు విస్తరించింది.
- ప్రస్తుతం (2015-16) తెలంగాణలో ఈ బ్యాంకుల సంఖ్య 4682. వీటిలో ఎక్కువగా హైదరా బాద్‌లో (1102) ఉండగా తక్కు వగా ఆదిలాబాద్‌లో (239) ఉన్నాయి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**జల రవాణా**

- ఓడరేవులను అంతర్జాతీయ వ్యాపారానికి ముఖ ద్వారాలు (గేట్ వే ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్) గా పిలుస్తారు.
- రవాణా మార్గాలన్నింటిలోకి అతి తక్కువ ఖర్చుతో కూడిన రవాణా.

**దేశంలో అంతర్జాతీయ జాతీయ జలమార్గాలు**

- నేషనల్ వాటర్ వే-01 : గంగా-భగీరథ-హుగ్లీ నదులు (హల్దియా నుండి అలహాబాద్) (ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్)
- నేషనల్ వాటర్ వే-02 : బ్రహ్మపుత్ర నది (సాదియా (అసోం) నుండి దుబ్రి (బంగ్లాదేశ్ సరిహద్దు))
- నేషనల్ వాటర్ వే-03 : పశ్చిమ తీర కాలువ-కేరళ (కొట్టాపురం నుండి కొల్లాం-కేరళ) 205 కి.మీ.
- నేషనల్ వాటర్ వే-04 : బకింగ్‌హెూమ్ కాలువ (కాకినాడ నుండి పుదుచ్చేరి)
- నేషనల్ వాటర్ వే-05 : బ్రహ్మిణి నది నుండి మహానది డెల్టా (ఒడిశా)

**పశ్చిమ తీరంలో ప్రధాన ఓడరేవులు :**

**1. కాండ్ల ఓడరేవు (దీన్ దయాళ్ ఓడరేవు)**
- గుజరాత్ రాష్ట్రంలో ఉంది. ఇది పోటు-పాటుల మీద ఆధారపడిన ఓడరేవు.
- కాంబే సింధుశాఖ గుజరాత్‌లో ఉంది.
- విభజన వల్ల అభివృద్ధి చెందిన ఓడరేవు. కనుక దీనిని విభజన సంతానం అంటారు.

**2. ముంబై ఓడరేవు : మహారాష్ట్ర**
- పురాతన, అతిపెద్ద సహజ, లోతైన ఓడరేవు 2/3 వంతు పెట్రోలియం దిగుమతులు దీని ద్వారా జరుగుతున్నాయి.

**3. నవసేవ ఓడరేవు (లేదా) జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు-మహారాష్ట్ర**
- దేశంలో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణం
- ఇది ముంబై శాటిలైట్ ఓడరేవుగా పనిచేస్తుంది.
- అతిపెద్ద కంటైనర్ కలిగిన ఓడరేవు. లార్జెస్ట్ కంటైనర్ పోర్ట్

**4. మర్మగోవా ఓడరేవు - గోవా**
- ఇది వాస్కోడిగామా పట్టణం వద్ద వాస్కో అఖాతంలో గల ఓడరేవు.
- దేశ ఎగుమతిలో 31% ఇరాన్ దేశానికి ఇనుము ఎగుమతి చేస్తున్నారు.

**5. న్యూ మంగుళూరు ఓడరేవు-కర్ణాటక**
- దీనిని గేట్ వే ఆఫ్ కర్ణాటక అంటారు.
- దీనినే పనంబర్ ఓడరేవు అంటారు.
- గురంపుర నది ఒడ్డున నిర్మించిన ఓడరేవు.

**6. కొచ్చి/ కొచ్చిన్ ఓడరేవు - కేరళ**
- ఇది సహజ మరియు సౌందర్యవంతమైన ఓడరేవు.



- దీనిని అరేబియా సముద్రపు రాణి అని పిలుస్తారు.
- ఇది వెంబనాడ్ లాగూన్ ముఖద్వారంలో గల విల్లింగ్‌టన్ ద్వీపంలో నిర్మించారు.

**7. విజింజం ఓడరేవు - కేరళ**
- అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవు
- భారత ప్రధాని నరేంద్ర మోడి మే 2,2025న ప్రారంభించారు.
- తిరువనంతపురంకు 16 కి.మీ. దూరంలో ఉంది.

**తూర్పు తీరంలో ఓడరేవులు :**

**1. కోల్‌కత్తా ఓడరేవు - పశ్చిమ బెంగాల్**
- ఇది బంగాళాఖాతానికి 128 కి.మీ. దూరంలో హుగ్లీ నది మీద నిర్మించబడింది
- ఈ ఓడరేవును తూర్పు భారతదేశపు ముఖద్వారం అని అంటారు. (గేట్ వే ఆఫ్ ఈస్ట్ ఇండియా)
- పురాతన నౌకాశ్రయం ఇందులో హల్దియా ఓడరేవు కూడా అంతర్భాగం.
- హుగ్లీ నది ఆధారిత ఓడరేవు.
- పురాతనమైనది, శ్యాంప్రసాద్‌ముఖర్జీ పోర్ట్ అని కూడా పిలుస్తారు.
- పృష్టభూమి ప్రాంతాలు : ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, వెస్ట్ బెంగాల్, సిక్కిం, ఈశాన్యరాష్ట్రాలు
- ఎగుమతులు : తేయాకు, పంచదార, ఇనుము, మైకా, జౌళి వస్తువులు
- దిగుమతులు : ఎరువులు, రసాయనాలు.
- హల్దియా కోల్‌కత్తా ఓడరేవుకు శాటిలైట్ ఓడరేవుగా పనిచేస్తుంది.

**2. పారాదీప్ ఓడరేవు-ఒడిశా**
- చక్రవాతాల వల్ల అత్యధిక నష్టాన్ని చవిచూస్తుంది.
- భారీ స్థాయిలో ఇనుము ఎగుమతి.
- రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించబడినది.

**3. విశాఖపట్నం ఓడరేవు-ఆంధ్రప్రదేశ్**
- దేశంలో అత్యంత లోతైన మరియు సహజ సిద్ధమైన భూపరివేష్ఠిత ఓడరేవు.
- జపాన్‌కు ఇనుము ఖనిజం ఎగుమతి అధికంగా ఈ ఓడరేవు ద్వారా జరుగుతుంది.
- డాల్ఫిన్ నోస్ కొండ, యారాడ కొండలు సహజ రక్షణగా పనిచేస్తున్నాయి.
- ఎగుమతులు: ఇనుము, మాంగనీస్, పొగాకు, (ఇనుము-బైలాదిల్లా) ఎక్కువగా జపానుకి ఎగుమతి
- దిగుమతులు : యంత్రాలు, క్రూడాయిల్

**4. ఎన్నోర్ ఓడరేవు - తమిళనాడు**
- కామరాజన్ ఓడరేవుగా పిలుస్తున్నారు.
- భారతదేశంలో 12వ ప్రధాన ఓడరేవు.
- చెన్నై ఓడరేవు పైన ఒత్తిడి తగ్గించటానికి చెన్నైకి 25 కి.మీ. ఉత్తరాన అభివృద్ధి చేసిన ఓడరేవు
- ఎన్నోర్ క్రిక్ వద్ద నిర్మించారు. కృత్రిమ ఓడరేవు.
- నెదర్లాండ్స్ సహకారంతో నిర్మించిన మొదటి కార్పోరేషన్ ఓడరేవు.

**5. చెన్నై ఓడరేవు - తమిళనాడు**
- తూర్పు తీరంలో అతి పెద్దది
- అతి పురాతన ఓడరేవు 1859వ సం.
- మానవ నిర్మిత ఓడరేవు (కృత్రిమమైన ఓడరేవు) భారీ సేవలకు అనుకూలం కాదు.

**6. ట్యుటికోరిన్ ఓడరేవు - తమిళనాడు.**
- నూతన నామం - తుత్తుకుడి
- ముత్యపు చిప్పలకు ప్రసిద్ధి
- హిందూ మహాసముద్రంలో గల ఒకే ఒక ఓడరేవు.
- మరొక పేరు - వి.ఓ. చిదంబరనర్ ఓడరేవు
- మన్నార్ సింధు శాఖలో గల కృత్రిమ ఓడరేవు.
- ధనుష్కోడి ఓడరేవు : తమిళనాడు
- వాదనన్ ఓడరేవు (మహారాష్ట్ర) సాగరమాల ప్రాజెక్టులో భాగంగా
- 1966లో ఇండియన్ పోర్ట్ అసోసియేషన్ ఏర్పడింది. హెడ్ క్వార్టర్ న్యూఢిల్లీ
- ఇండియాలో చిన్న, మధ్యతరహా ఓడరేవులు 187
- నెల్లూరు జిల్లాలో క్రిష్ణపట్నం ఓడరేవు ఆసియాలోని తొలి గ్రీన్ ఫీల్డ్ ఓడరేవు



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ:9849972622

SSC, RRB, PSC
Police, Bank Exams

# REASONING ANALOGY

1Q. Select the related number from the given alternatives. 64 : 144 : : 256 : ?

(A) 16 (B) 400
(C) 32 (D) 336

Solution:(B) 400

Explanation:
The relationship is that 64 ? $8^2$ and 144 ? $12^2$. Similarly, 256 ? $16^2$, so the next number should be 400 ($20^2$).

2Q. Select the related number from the given alternatives. 49 : 216 : : 36 : ?

(A) 25 (B) 325
(C)1125 (D)125

Solution: (D) 125

Explanation:
The relationship is that 49 = $7^2$ and 216 = $6^3$. Similarly, 36 = $6^2$, and the cube of 6 is 125.

3Q. Select the related number from the given alternatives. 625 : 25 : : 225 : ?

(A)14 (B) 15
(C)16 (D) 17

Solution:(C) 16

Explanation:
The relationship is that 625 ÷ 25 = 25, and
similarly, 225 ÷ 25 = 16.

4Q. Select the related number from the given alternatives. 2, 4, 2 : 4, 16, 4 : : 1, 1, 1 : ?

(A) 2, 2, 2 (B)1, 1, 1
(C)2, 13, 2 (D)2, 4, 2

Solution:(A) 2, 2, 2

Explanation:
The relationship involves multiplying each number.
For the first set, 2 ? 4 (2 × 2), 4 ? 16 (4 × 4), and 2 ? 4 (2 × 2).
Similarly, for 1, 1 ? 2,
so the answer is 2, 2, 2.

5Q. Select the related number from the given alternatives. 1, 2, 4, 7 : 3, 4, 6, 9 : : ? 2, 3, 5, 8

(A)1, 3, 4, 7
(B)3, 5, 6, 8
(C) 2, 4, 5, 8
(D)0, 1, 3, 6

Solution:(B) 3, 5, 6, 8

Explanation:
The first sequence follows the pattern of adding successive numbers:
1 + 1 = 2,
2 + 2 = 4,
4 + 3 = 7.
Similarly, for the second sequence:
3 + 1 = 4,
4 + 2 = 6,
6 + 3 = 9.
The next logical sequence is
2 + 1 = 3,
3 + 2 = 5,
5 + 3 = 6,
6 + 2 = 8.

6Q. Select the related number from the given alternatives. 6 : 1 7 : : 9 : ?

(A) 26 (B) 25
(C) 27 (D) 28

Solution:(A) 26

Explanation:
The relationship is that 6 × 2 + 5 = 17, and similarly, 9 × 2 + 8 = 26.

7Q.Select the related number from the given alternatives. 9 : 81 : : 12 : ?

(A) 124 (B) 134
(C)144 (D)104

Solution:(C) 144

Explanation:The relationship is that
$9^2$ = 81,
and similarly,
$12^2$ = 144.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**నవంబరు 24 - నవంబరు 30**

- రష్యాతో దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన నూతన శాంతి ఒప్పందానికి ఉక్రెయిన్ అంగీకరించినట్టు అమెరికా అధికారులు వెల్లడించారు.
- పాకిస్థాన్ తమ దేశంపై వైమానిక దాడులు చేయడంతో పది మంది పౌరులు మరణించారని తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది.
- చైనా షెన్‌జౌ-22 వాహకనౌకను విజయవంతంగా ప్రయోగించింది. ఇటీవల అంతరిక్ష కేంద్రం వద్ద ఢీకొట్టిన స్పేస్‌క్రాఫ్ట్ స్థానంలో దీనిని కక్ష్యలో ప్రవేశపెట్టింది.
- కెనడాలో వేలాదిమంది భారత సంతతి కుటుంబాలకు ప్రయోజనం కలిగిస్తుందని భావిస్తున్న నూతన పౌరసత్వ చట్టానికి ఆమోదముద్ర పడింది.
- ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిసంస్కరణలు ఇక ఎంత మాత్రం ఓ ఎంపిక కాదని, అవసరమని ప్రధాని మోదీ అన్నారు.
- థాయ్‌లాండ్‌లో జరిగిన అందాల పోటీలలో ఫాతిమా బాష్ (మెక్సికో) మిస్ యూనివర్స్ కిరీటం కైవసం చేసుకుంది.
- యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్టు పాకిస్థాన్ వెల్లడించింది.
- సంప్రదాయ జ్ఞానాన్ని పరిరక్షించడం, ప్రజారోగ్యం, శ్రేయస్సు కోసం 'జీ20 గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు
- వైట్ హౌస్ సమీపంలో ఇద్దరు నేషనల్ గార్డు సిబ్బందిపై ఓ అఫ్ఘాన్ జాతీయుడు కాల్పులు జరిపిన నేపథ్యంలో తృతీయ ప్రపంచ దేశాల (పేద దేశాలు) నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- 'లోవీ ఇన్‌స్టిట్యూట్' విడుదల చేసిన 'ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత్ మూడో ర్యాంకును కైవసం చేసుకుంది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో నిలువగా, చైనా రెండో స్థానంలో ఉంది.
- బంగ్లాదేశ్ బహిష్కృత ప్రధాని షేక్ హసీనాకు ఢాకా ప్రత్యేక కోర్ట్ మూడు అవినీతి కేసుల్లో మొత్తంగా 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

## రాష్ట్రీయం

**నవంబరు 24 - నవంబరు 30**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది.
- ఏపీ రాజధాని అమరావతిలో విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది.
- పంచాయతీ ఎన్నికల్లో విధి విధానాలను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు స్థానానికి పోటీ చేసే అభ్యర్థి వయసు 21 ఏండ్లకు తక్కువగా ఉండరాదు. అభ్యర్థులు అదే గ్రామం లో ఓటరుగా నమోదై ఉండాలి. ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో ఉద్యోగి పోటీ చేయాలంటే నామినేషన్‌కు ముందే రాజీనామా ఆమోదం చేయాలి. ఒక వ్యక్తి క్రిమినల్ కోర్టు ద్వారా దోషిగా నిర్ధారణ అయితే ఐదేళ్ల వరకు పోటీ చేయడానికి అనర్హుడవుతారు.







- మన దేశంలోనే మొట్టమొదటి 'యాంటీ డ్రోన్ పాట్రోల్ వెహికిల్ (ఏడీపీవీ)'ను హైదరాబాద్‌కు చెందిన ఇంద్రజాల్ డిఫెన్స్ సంస్థ ఆవిష్కరించింది.
- ప్రపంచంలో అత్యంత నివాస యోగ్యమైన టాప్-100 నగరాల్లో హైదరాబాద్ స్థానం సంపాదించింది. దేశం నుంచి బెంగళూరు 29, ఢిల్లీ 54వ స్థానంలో నిలవగా హైదరాబాద్ 82వ స్థానం సాధించింది.

## జాతీయం


**నవంబరు 24 - నవంబరు 30**

- హైదరాబాద్ రావిర్యాలలోని స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంస్థ.
- ఇథియోపియాలోని అగ్ని పర్వతం (హేలీ గుబ్బీ) విస్ఫోటం నుంచి వెలువడుతున్న పొగ, ధూళి, బూడిద భారతదేశాన్ని తాకింది.
- ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ సింగపూర్‌లో మరణించడం ప్రమాదవశాత్తు జరిగింది కాదని, అది ఉద్దేశ పూర్వక హత్య అని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు.
- అయోధ్యలోని రామ్‌లల్లా ఆలయంపై కాషాయ జెండా ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ధర్మ ధ్వజం కేవలం జెండా మాత్రమే కాదు అని, భారతీయ నాగరికతకు పునర్జీవంగా ఈ పతాకం నిలుస్తుందని ప్రధాని మోదీ అన్నారు.
- శత్రు దేశాల జలాంతర్గాములను సైలెంట్‌గా వెంటాడే యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ మాహె' నౌకాదళంలో చేరింది.



- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు.
- ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్ష పదవికి సీనియర్ జర్నలిస్ట్, హార్డ్‌న్యూస్ సంపాదకుడు సంజయ్ కపూర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు
- బాలీవుడ్ ఫిల్మ్ స్టార్ ధర్మేంద్ర కన్నుమూశారు.
- ప్రతిష్టాత్మక కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ ఆతిథ్య హక్కులను భారత్ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా 2030 ఈ పోటీలు జరగనున్నాయి.
- సొంతగడ్డపై భారత్ దక్షిణాఫ్రికా చేతిలో క్రికెట్ టెస్టు సిరీస్‌ను 2-0 తేడాతో కోల్పోయింది.
- అంధుల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో భారత్ అమ్మాయిలు టైటిల్ సాధించారు.
- ఢాకా వేదికగా జరిగిన మహిళల కబడ్డీ వరల్డ్‌కప్‌లో భారత్ విజయం సాధించింది.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 60వ అఖిల భారత డీజీపీలు/ఐజీపీల సమావేశం రాయ్‌పూర్‌లో జరిగింది.
- ఒకప్పుడు అత్యంత సుసంపన్నమైన సింధూ లోయ నాగరికత కరువులతోనే అంతరించిపోయిందని ఐఐటీ గాంధీనగర్‌కు ప్రొఫెసర్లు పేర్కొన్నారు.
- కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోల్‌కతాలోని రాజ్‌భవన్ పేరును లోక్ భవన్‌గా పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్ మార్చారు.
- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) విడుదల చేసిన సీస్మిక్ జోనేషన్ మ్యాప్‌లో హిమాలయ పర్వతాలు అత్యధిక భూకంప ముప్పు పరిధిలో ఉన్నాయి.
- ఒడిశా మాజీ చీఫ్ జస్టిస్ ఎస్ మురళీధర్ ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదంలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ఏర్పాటు చేసిన ఇజ్రాయెల్-పాలస్తీనా కమిషన్ చీఫ్‌గా ఎన్నికయ్యారు.
- ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహాన్ని (77అడుగుల) గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ్ జోవోత్తమ్ మఠంలో ప్రారంభించారు. గుజరాత్‌లో సర్దార్ పటేల్ ఏకతా స్టాచ్యూ తయారు చేసిన ప్రముఖ శిల్పకారుడు రామ్ సుతార్ దీన్ని రూపొందించారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట**

గ్రూప్-2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టు సీజే ధర్మాసనం ఊరటనిచ్చింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, 2015-16లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షను ఇటీవల న్యాయమూర్తి నగేష్ భీమపాక నేతృత్వంలోని హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పరీక్షల సమయంలో హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని పేర్కొంది. తిరిగి మూల్యాంకనం చేయాలని బోర్డును ఆదేశించారు. ఆ తర్వాత మళ్లీ అర్హుల జాబితాను ప్రకటించాలని చెప్పారు. ఎనిమిది వారాల్లోగా పునః మూల్యాంకరనం జరుగాలని.. జాబితా ప్రకటన ప్రక్రియ ముగించాలని సూచించారు. అయితే, సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ పలువురు సీజే ధర్మాసనాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు ఇరువర్గాల వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ జడ్జి ఆదేశాలను పక్కన పెట్టింది.

పదేళ్ల కిందట అంటే.. 2015-16లో 439 పోస్టులకు గ్రూప్ 2 పరీక్ష నిర్వహించిన టీజీపీఎస్సీ.. 2016 నవంబర్‌లో రాత పరీక్షలు నిర్వహించింది. అయితే.. ఈ పరీక్షలో కొందరు వైట్‌నర్ ఉపయోగించారంటూ పలువురు కొందరు అభ్యంతరం తెలుపుతూ హైకోర్టును ఆశ్రయించారు. టీజీపీఎస్సీ 2019లో నియామకాలు చేపట్టింది. నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. వైట్‌నర్, దిద్దుబాటు ఉన్న ప్రశ్నప్రత్రాలను మూల్యంకనం చేయడంపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ అసహనం వ్యక్తం చేసింది. అలానే ట్యాంపరింగ్ జరిగినట్టు తెలిసినా సరే మూల్యంకనం చేయడం చట్టవిరుద్ధమని న్యాయమూర్తి అభిప్రాఅయపడ్డారు. సాంకేతిక కమిటీ సూచన ప్రకారం అప్పటి ప్రశ్నపత్రాలను తిరిగి మూల్యంకనం చేయాలని ఆదేశాలు బెంచ్ ఆదేశించింది.



**ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు..**

ఇండియన్ ఆర్మీ క్రీడా కోటాలో డైరెక్ట్ ఎంట్రీ కింద హవిల్దార్, నాయబ్ సుబేదార్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఖాళీల వివరాలు తెలియజేస్తూ త్వరలోనే కమిషన్ ప్రకటన వెలువరించనుంది. 2023 అక్టోబర్ 1 నుంచి, ఆ తరువాత అంతర్జాతీయ, జూనియర్ లేదా సీనియర్ కేటగిరీలో జాతీయ ఛాంపియన్‌షిప్, ఖేలో ఇండియా గేమ్స్, యూత్ గేమ్స్, ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో పాల్గొన్న క్రీడాకారులు దరఖాస్తు చేస్తుకోవచ్చు. నియామక ట్రయల్స్ కోసం అర్హత కలిగిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు భారత సైన్యం ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. స్పోర్ట్స్ కోటాలో హవల్దార్, నాయబ్ సుబేదార్ పోస్టులకు భర్తీ చేసుకునే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి. అథ్లెటిక్స్, ఆర్చరీ, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, డైవింగ్, ఫుట్‌బాల్, ఫెన్సింగ్, జిమ్నాస్టిక్స్, హాకీ, హ్యాండ్‌బాల్, కబడ్డీ తదితర క్రీడల్లో అంతర్జాతీయ లేద జూనియర్ లేదా సీనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్ లేద ఖేలో ఇండియా గేమ్స్ లేదా యూత్ గేమ్స్‌లో పాల్గొని ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 17 సంవత్సరాల నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. అంటు మార్చి 31, 2001 నుంచి ఏప్రిల్ 1, 2008 ఏళ్ల మధ్య జన్మించి ఉండాలి. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా డిసెంబర్ 15, 2025వ తేదీలోగా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎలాంటి రాత పరీక్ష లేకుండానే స్పోర్ట్స్ ట్రయల్స్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**తెలంగాణ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాలు..**

రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 17 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఆఫ్‌లైన్‌లో విధానంలో డిసెంబర్ 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు

**సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసులో సివిల్ జడ్జిల(జూనియర్ డివిజన్) స్థాయిలో 66 పోస్టులను భర్తీ చేయడానికి ఆన్‌లైన్ పద్ధతిలో అర్హులైన వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

సివిల్ జడ్జిల(జూనియర్ డివిజన్) పోస్టులకు డిసెంబర్ 8వ తేదీ నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపాల్సి ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత స్రీనింగ్ పరీక్ష ద్వారా అభ్యర్దులను ఎంపిక చేస్తారు. పోస్టుల పరీక్ష తేదీలు, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత స్రీనింగ్ పరీక్ష తేదీ తదితర వివరాలను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు.

పూర్తి వివరాలకు అభ్యర్దులు హైకోర్టు వెబ్‌సైట్ http://tshc.gov.comను సంప్రదించాలి.